దుద్యాల్ మండల సమీకృత భవనానికి భూసర్వే

భవన నిర్మాణం కోసం సర్వేచేస్తున్న అధికారులు

దుద్యాల్,అక్టోబరు 25,ప్రభాతవార్త : దుద్యాల్ మండల కేంద్రంలోని 1105 సర్వేనంబర్‌లో మండల సమీకృత భవన నిర్మాణానికి శుక్రవారం భూ సర్వే నిర్వహించారు.గ్రామంలోని పల్లెప్రకృతి వనం తోపా టు పక్కన ఉన్న 2ఎకరాల భూమిని సమీకృత భవన నిర్మాణం కోసం కేటాయించాలని ప్రాథమి కంగా నిర్ణయించారు.ప్రభుత్వ భూమిలో పట్టాలు ఉన్న పేదలకు నష్టం జరగకుండా చూడాలని జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రధానకార్యదర్శి మేరుగు వెంకట య్య, ఖాజ,శ్రీశైలంగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వేయర్ మహేష్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 25) : తెలంగాణ రాష్ట్రంలోనే భారీ ఎత్తున నిర్వహించనున్న సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాద్‌నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈనెల 27న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో యాదవ సమ్మేళనం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుండి యాదవ సోదరులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు అన్ని కులాల ప్రజాప్రతినిధులు, నాయకులు కులాలకతీతంగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.షాబాద్ మల్లేష్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్, నల్క బాల్‌రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, బాలమోని మల్లేష్ యాదవ్, బీజేపీ రవి యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, నడికూడ సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

బొంరాస్‌పేట్,అక్టోబరు 25,ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ బొంరా స్‌పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ప్యాన్లు,ట్యూబ్‌లైట్స్, బెడ్సు, మేడికల్ మందుల గదిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రోగుల వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి మంచి మేరుగైన వైద్యం అందించేందు వైద్యులు కృషిచే యాలని ఆసుపత్రిలో జరుగుతున్న పనులకు సంబంధించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం మండల పరిష త్ కార్యలయంలో ఎంపిడిఓ వెంకన్‌గౌడ్‌తో సమావేశం కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఎంపిడిఓ కార్యలయం సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిని నిర్బంధించి

ఫార్మా రైతుల ఆందోళన

పరిస్థితి ఉద్రిక్తం.. రంగంలోకి పోలీసులు

ఫార్మా రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట్(వికారాబాద్ జిల్లా),అక్టోబరు 25,ప్రభాతవార్త : దుద్యాల్ మండలం లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి గ్రామాలలో ప్రభుత్వం కోత్తగా ఫార్మా ఏర్పాటుతో భూములను కోల్పోతున్న రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరించేందుకు శుక్రవారం వస్తుండడంతో రైతులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన తెలియజేసేందుకు సిద్ధమైన సందర్భంలో మండల పరిధిలోని రోటిబండతాండలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకోంది. దుద్యాల్ మండలం కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులు అవిటి శేఖర్ ఈ సమావేశంకు హజరయ్యేందుకు హైదరాబాద్ నుండి వారి గ్రామం లగచర్లకు వస్తున్న సందర్భంలో రోటిబం డతాండ దగ్గర గిరిజన రైతులు అయనను అడ్డుకుని ప్రశ్నించగా ఫార్మాకు తమ భూములను ఇవ్వాలని కోరాగా ఆగ్రహించిన రైతులు శేఖర్‌పై దాడిచేసి అయనపై చేయి చేసుకోవడంతో పరిస్థితి ఉధృతంగా మారడం జరిగింది.రైతులు అయనపై దాడిచేయడం తోపాటు తాండలో ఉన్న గ్రామపంచాయతీ భవనంలో అయనను నిర్బంధించి తమ భూములు తమకు కావాలని ఆందోళన నిర్వహించారు.పరిస్థితి ఉధృతంగా మారడంతో రంగంలోకి దిగిన జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి, తహసీల్దార్ వెంకటేష్, పరిగి డిఎస్‌పీ కరుణసాగర్‌రెడ్డి,కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్‌ఐలు రాహుఫ్,పోలీస్‌లు రైతుల ఆందోళనను అదుపుచేయడం కోసం రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపు చేశారు.

నేడు కొడంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన

బొంరాస్‌పేట్, అక్టోబరు 25,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో శనివారం నాడు పర్యటించనున్నరని మండల అధ్యక్షలు నర్సిములుగౌడ్ తెలిపారు.ఉదయం 11గంటలకు కొడంగల్ నియోజకవర్గంకు ముఖ్యమంత్రి వస్తున్నరని 11గంటలకు మద్దూర్ మండలంలో ఇటీవలే మృతి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ కుమారుడు సతీష్ కుటుంబాన్ని పరామర్శించడం జరుగుతుందని తెలిపారు.అక్కడి నుండి మధాహ్నం 12గంటలకు బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు నర్సి రెడ్డి మృతిచెందడంతో సీఎం వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని వారు తెలిపారు.

దైవం ముందు అందరూ సమానమే

ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలపై టిటిడి పునరాలోచన చేయాలి

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 25) : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తెలం గాణ ఎమ్మెల్యేల సిఫార్సు లేఖల అంశంపై ప్రభుత్వంతో చర్చించి పునరాలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ ఈ అంశంపై స్పందిస్తూ.. తెలంగాణ ఎమ్మెల్యేల సిఫార్సు లేఖల అంశంలో పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. దైవ దర్శనం భక్తులందరికీ సమా నమే నని, ప్రాంతాల వారీగా విడదీసి చూ డకుండా అందరూ ఒక్కటేనన్న భావనతో వెంకటేశ్వర స్వామి దర్శనం కల్పించాల్సిన బాధ్యత టీటీడీ బోర్డుపై ఉందన్నారు. టీటీడీ స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోక్యం చేసుకొని తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యే భక్తి మనోభావాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేల లేఖలు తీసుకోవడం వల్ల దేవస్థానం పవిత్రతకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొన్నారు. తెలంగాణలో యాదగిరిగుట్ట, భద్రాచలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల నిర్వాహకులు అన్ని ప్రాంతాల ప్రజాప్రతినిధుల పట్ల ప్రోటోకాల్ పాటిస్తారన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వెంకటేశ్వర స్వామి అందరికీ ఆరాధ్య దైవమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయినప్పటికీ తెలుగువారంతా కలిసిమెలిసి ఉన్నారని అన్నారు. తిరుమలలో దైవదర్శనాలకు ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే సిఫార్సులేఖలను అంగీకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, తదితరులు ఉన్నారు.

గ్రూపు-1 మెయిన్స్ పరీక్షా కేంద్రం తనిఖీ

పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 25, ప్రభాతవార్త

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూపు-1మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి తనిఖీ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని దుండిగల్‌లోని మర్రి లక్ష్మారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో గ్రూపు-1పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగ జరుగుతున్నాయా..సిసి కెమెరాలు పనిచేస్తున్నాయా అని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలోని గదులలో పర్యటించి పరీక్షల నిర్వాహణను ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో దుండిగల్ తహసీల్దార్ మతిన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో పోలీసుల నాకాబంధీ

నిషేధిత వస్తువులపై ప్రత్యేక నజర్

ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

మీడియాతో మాట్లాడుతున్న షాద్‌నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్.రంగస్వామి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 25) : ఫరూఖ్‌నగర్‌లో షాద్‌నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్ రంగస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు భారీ ఎత్తున నాకాబంధీ నిర్వహించారు. పట్టణంలోని ఫరూఖ్‌నగర్, రైతు కాలనీ చౌరస్తా పరిసర ప్రాంతాలలో ఆరు బృందాలుగా విడిపోయిన పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ప్రార్థనా మందిరాలు, వాహనాలు, గుట్కా, బెల్టు షాపుల తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్.సి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేశారు. వాహనాల రా కపోకలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పోలీసులు పరిశీలించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర సీఐలు నాకాబంధీలో పాల్గొన్నారు. మొత్తం ఈ ఆపరేషన్‌లో ఏసీపీ ఆధ్వర్యంలో ఐదు మంది సీఐలు, 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్‌ల ఆదేశాలతో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా, అనుమతి లేకుండా మద్యం విక్రయించడం, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, ప్రార్థనా స్థలాల వద్ద పరిశీలన చేసినట్లు ఏసీపీ రంగస్వామి మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వాహన ధృవపత్రాలను పరిశీలిస్తున్న మహిళ ఎస్ఐ సుశీల

మార్కెట్ కమిటి చైర్ పర్సన్‌గా సులోచన కృష్ణారెడ్డి..?

వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బాబర్..!

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 25) : షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి భార్య ఏరెడ్డి సులోచనను పార్టీ వర్గాలు ఎంపిక చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రజాభిమానం చూరగొన్న కృష్ణారెడ్డి ఎంపీటీసీగా పనిచేశారు. ప్రస్తుతం కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉన్నారు. కృష్ణారెడ్డి ప్రజలతో, కార్యకర్తలతో, అధికారులతో ఎంతో హుందాగా మర్యాదపూర్వకంగా మెలుగుతారని, అలాంటి వ్యక్తి భార్యను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. అదేవిధంగా వైస్ చైర్మన్‌గా పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్‌ను ఎంపిక చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో ఎంతో కాలంగా నిజాయితీగా పనిచేస్తున్న మహ్మద్ అలీఖాన్ బాబర్‌ను వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసే ప్రక్రియ మొదలైందని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటిసారిగా నామినేటెడ్ పోస్టులు భర్తీ అవుతున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప కూడా ఆశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి వైపు మొగ్గు చూపినట్లు సమాచారం. కృష్ణారెడ్డి రాజకీయాలలో తలపండిన నాయకుడిగా ఉన్నారు. అయితే ఆయన భార్య సలోచనకు రాజకీయ అనుభవం లేకపోయినప్పటికీ వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీ ఖాన్ బాబర్‌ను ఎంపిక చేయడంతో దాదాపు కమిటీ బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కొందరి పేర్లు ఎంపిక చేసినట్లు సూచనప్రాయంగా తెలుస్తోంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 25) : బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలను కోరారు. శుక్రవారం బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగారెడ్డిగూడ, నాగులపల్లి, రాసుమల్లగూడ, ఎలికట్ట, రంగంపల్లి, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, కందివనం, దేవునిపల్లి, అయ్యవారిపల్లి, భీమారం, రాయికల్, అన్నారం గ్రామాల్లో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెజారిటీ సభ్యత్వాలు చేసినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటగలమని, ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గెలిచే అవకాశం ఉంటుందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియ్ నాయకులు చేగు సుధాకర్, కడెడ్ల నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేష్, రవి, భీమయ్య, చందర్, అజయ్, సుమన్ గౌడ్, కిరణ్, లింగం, శివ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నంపై

డిఎల్పీఓ విచారణ

చౌదర్‌పల్లి గ్రామపంచాయతీలో డిఎల్‌పిఓ సాధన, ఎంపిఓ శ్రీలత,సెక్రటరీ జ్యోత్స్న

యాచారం అక్టోబరు25,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామపంచాయతీలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం సంబంధించిన అనుమతులు కోరుతూ పంచాయతీ సెక్రెటరీ జోష్నను కోరగా నిబంధనలు చెప్పుతూ కాలయాపన చేసినందుకు ఆ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన అందరికీ విధితమే..ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డిఎల్పిఓ సాధన శుక్రవారం యాచారం ఎంపిఓ శ్రీలతో కలిసి విచారణ చేపట్టారు.చౌదర్‌పల్లి గ్రామంలో బాధితుని ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసి జరిగిన అంశాలు అన్నిటిని తెలుసుకున్నారు.గ్రామంలో పలువురు వ్యక్తులను పిలిచి విషయాలను అడిగి తెలుసుకున్నారు.కొందరు రాతపూర్వకంగా సెక్రెటరికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఇంటి అనుమతుల కోసం ఆ వ్యక్తి ప్రాణం పోయేంత విసిగిపోయాడని ఆవేదన వ్యక్తం చేసినట్లు పలువురు పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే ఎంపిడివో నరేందర్ రెడ్డి చౌదర్‌పల్లి సెక్రెటరీగా గున్‌గల్ సెక్రెటరికి బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. యాచారం ఎంపిడివో కార్యాలయం ముందు చౌదర్‌పల్లి గ్రామస్తులు ధర్నా చేసేందుకు ప్రయత్నించగా ఎంపిడివో వారికి సర్ధి చెప్పి పంపించారు.పంచాయతీ చట్టం పేదవారికి శాపంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.యాజమాన్య ధ్రువీకరణ పత్రం,ఆస్తి ధ్రువీకరణ పత్రం,నో డ్యూ సర్టిఫికెట్లను గ్రామపంచాయతీ ద్వారా పొందే అవకాశం ఉన్న వాటిని సెక్రెటరీలు తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ నిరుపేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.అసలు ఈ చట్టాలను ఎవ్వరు తీసుకువచ్చారు.ఈ చట్టాల వల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే సందేహాలు సామాన్యానికి అర్థం కాలేకపోతున్నాయి.కోట్లల్లో కుంభకోణం జరుగుతున్న ఎన్నో వాటిని పట్టించుకోరు గాని చిన్నచితక సొంత స్థలంలో ఇల్లు కట్టుకొనికే చట్టాలు తీసుకువచ్చి పేద ప్రజలను ఇబ్బందుల గురిచేయడం చాలా బాధాకరమని అంటున్నారు.గ్రామపంచాయతీ చట్టాలపైన అవగాహన లేని వారి సంఖ్య అధికంగానే ఉందని అంటున్నారు.నా ఇల్లు నా జాగా నా ఇష్టం ప్రభుత్వానికి ఎందుకు నేను చెల్లించాలని ప్రశ్న సామాన్యనికి అర్థం కాని ప్రశ్నలు లాగా మారింది.చట్టాలను చేతీలో తీసుకొని కార్యదర్శులు ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటున్నారని డబ్బులు వసూలు చేయడమే వారి పనిగా అక్రమార్జనలో ముందుంటూన్నరని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.పంచాయతీ చట్టాలలో నిరుపేదలకు సరళి కల్పిస్తూ సంపన్నులకు శ్రీమంతులకు పెద్ద పెద్ద బిల్డింగ్‌లకు మాత్రమే చట్టాలను ప్రవర్తించేలా చేయాలని నిరుపేదలను ఇబ్బందులకు గురి చేయకుండా చూసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీగోడ పనులు ఆపాలి

శామీర్‌పేట, అక్టోబరు 25, ప్రభాతవార్త

కమిషనర్ వెంకట గోపాల్‌కు ఫిర్యాదు చేసిన నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగల మైసమ్మ చౌరస్తా సమీపంలోని డోమాస్ పక్కన గల సర్వేనెంబర్ 177గల భూమిలో అనుమతులు లేకుండ అక్రమంగ ప్రహరీగోడ నిర్మాణ పనులు చేపట్టారని వెంటనే ఆ నిర్మాణ పనులను ఆపాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌కు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ (3వ వార్డు) నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో కమిషనర్ వెంకట గోపాల్‌ను కలిసి వేణుగోపాల్‌రెడ్డి అక్రమ నిర్మాణ పనులను ఆపాలని కోరారు. ప్రహరీగోడ నిర్మాణ పనులకు అనుమతి పొందకుండ పనులు చేపడుతున్నారని సందర్శించి పరిశీలించి తగు చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణ పనులను ఆపాలని ఎస్.వేణుగోపాల్‌రెడ్డి కమిషనర్‌ను కలిసి పిర్యాదు చేసి కోరారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌ను వివరణ కోరగ ప్రహరీగోడ అక్రమ నిర్మాణం పనులు జరుగుతున్నట్లు ఫిర్యాదు అందినట్లు, దీని కోసం అనుమతి పొందలేదని, శనివారం తాను, టిపిఓ సందర్శించి ఆ నిర్మాణ పనులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటగోపాల్ వివరించారు.

చెరువుల్లో చేపపిల్లలను వదిలిన ముదిరాజ్ సంఘం సభ్యులు

పూడూర్ చెరువులో చేపపిల్లలను వదులుతున్న సంఘం సభ్యులు

మేడ్చల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ చెరువుల్లో గురువారం ముదిరాజ్ సంఘం నేతలు వదిలారు. గ్రామంలోని ఎర్ర చెరువు, మొగుళ్ల చెరువు, మోతుల కుంట, నెల్లి కుంట చెరువుల్లో 70 వేల చేపపిల్లలను వేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు పరమేష్, శ్రీరాం, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, పాండు, ఎం శ్రీనివాస్, కే శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముచ సైన్స్ సంబరాలు

కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృంధం ఆధ్వర్యంలో శుక్రవారం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ ప్రతిభ పరీక్ష 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులందరూ ఈ పరీక్షకు హాజరుకావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కోరారు.

3 కె రన్ విజయవంతం

సైకిల్ ర్యాలీలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్,అక్టోబరు 25, ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుంచి హరితా రిసార్టు వరకు సైకిల్ ర్యాలీ, 3 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నం పోలీసు శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారని గుర్తు చేశారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. అమరుల త్యాగ ఫలంగానే దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రక్తదానం చేయడం ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉయోగపడుతుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేస్తే వారిపాలిట దేవుళ్ళుగా మారతారు పేర్కొన్నారు. రక్తదానం మహా దానమని, రక్తదానంపై అపోహలు చెందవద్దని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, విద్యార్థులను, యువకులను జిల్లా ఎస్పీ అభినంధించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, పివి మురళీధర్, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి ,ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ సాయి చౌదరి, వైస్ చైర్మెన్ డా.సత్యనారాయణ గౌడ్, ట్రెజరీయర్ జిడి నాయుడు, సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగడిరైచూర్‌లో పులి సంచారం..?

కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలోని పంటపొలాల్లో పులి సంచరిస్తుందని గ్రామస్థులు,ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో శుక్రవారం వారు ఘటనా స్థలానికి చేరుకొని పులి పంట పొలాల్లో పులి పాదముద్రలను సేకరించారు. పంట పొలాల్లో పడి ఉన్న అడవి పందుల కళేబరాలు,పాదముద్రలను వారు పరిశీలించారు.అక్కడ సంచరిస్తున్నది పులి కాదని హైనా అయి ఉంటుందని ఫారెస్టు అధికారులు తెలిపారు. పులి సంచరిస్తున్నదని సమాచారం అందడంతో గ్

ప్రజలంతా తడి,పొడి చెత్తను వేరుచేసి ఆటోల్లో వేయండి

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్‌లో చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలలో వేయాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో, 4,5,6 డివిజన్ల పరిధిల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో కలిసి కమీషనర్ ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయాలని అవగాహన కల్పిస్తూ బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. చెత్త, నీరు ఉన్నచోటనే వ్యాధి కారకాలైన దోమలు, ఈగలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, బోధకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. పరిశుభ్రతను పాటించే వారు 90.శాతం వ్యాధులకు దూరం అవుతారన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని కమీషనర్ శరత్‌చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మల్లేష్, కృష్ణ, లక్ష్మీ నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

గృహకల్ప కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నిజాంపేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీకి టిఎస్ఆర్‌టిసి బస్సుసౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్‌రెడ్డిని గృహకల్ప కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఎదుర్కొంటున్న బస్సు సమస్య గురించి చెప్పడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి సంబంధిత డిపో మేనేజర్‌తో చరవాణి ద్వారా మాట్లాడడం జరిగింది. కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్‌పల్లి డిపో మేనేజర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. రాజీవ్‌గృహకల్ప కాలనీతో పాటు పరిసరకాలనీలలో దాదాపుగా 30 వేల కుటుంబాలు నివాసం ఉన్నప్పటికీ ముఖ్యంగా విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు కోసం కాలినడకన దాదాపు అరకిలోమీటర్ పైనే రావలసిన అవసరం ఏర్పడుతుందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, పలు డివిజన్‌ల అధ్యక్షులు సరళలక్ష్మణ్, పితాని శ్రీనివాసులు, సరితారెడ్డి, రాణి, సుమతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలి

బేగంబజార్,అక్టోబర్ 25 ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో బేగం బజార్ డివిజనల్ ఇంజనీర్‌గాపదవి భాద్యతలు చేపట్టిన మహ్మద్ పర్హాత్ అలీ తెలిపారు.డిఇ గా కొనసాగిన నెహ్రూ బదిలీ కావడం తో ఆయన స్థానంలో డి.ఇ టెక్నికల్‌గా కొనసాగిన పర్హాత్‌అలీ బేగంబజార్ డిఇగా బదిలీపై వచ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంబజార్, సీతారాంపేట్,ట్రూప్‌బజార్ ఎడిఇ పరుధుల్లోని 9తొమ్మిది సెక్షన్లలోని ట్రూప్‌బజార్,పుత్లీబౌలి, సుల్తాన్‌బజార్,కార్వాన్, దత్తాత్రేయనగర్,సీతారాంబాగ్,ఫీల్‌ఖానా,చుడీబజార్,సీతారాంపేట్ సెక్షన్ల పరుధులోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాల ని కోరారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తాననన్నారు. అంతేకాకుండా దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపారులకు,గృహ విద్యుత్ వినియోగదారులకు మెరుగైనసేవలు అందించేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రహదారులల్లో అడ్డదిడ్డంగా ఉన్నవిద్యుత్ వైర్లను కూడా సరి చేయడం జరుగుతుందన్నారు.వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులతోపాటు తమ బకాయి బిల్లులను కూడా చెల్లిం చాలని డి.ఇ మహ్మద్ పర్హాత్‌అలీ కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కళా గురువులందరికీ అందేలా కృషి చేయాలి

-కళాబంధు డాక్టర్ అనూహ్యారెడ్డి

ప్రసంగిస్తున్న కళాబంధు, సేవారత్న, సిటీ, టీవీ సీరియల్ నిర్మాత డాక్టర్ జి.అనూహ్యారెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కళా గురువులందరికీ అందేలా కృషి చేయాలని కళాబంధు, సేవారత్న, సిటీ, టీవీ సీరియల్ నిర్మాత డాక్టర్ జి.అనూహ్యారెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చినుకు కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కవి, విశ్లేషకులు పిఎన్.మూర్తి అధ్యక్షతన కళాగురువుల సమావేశం జరిగింది. డాక్టర్ అనూహ్యారెడ్డి మాట్లాడుతూ ఆరవై ఏళ్ళు దాటిన వృద్ధాప్య కళాకారులందరికీ పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని కళావేదికలను గుర్తింపు కలిగిన కళా సంస్థలకు వారి ప్రదర్శనలకు ఉచితంగా ఇవ్వాలని, ప్రతి జిల్లాల్లో కళావేదికలను నిర్మించాలని, కళాగురువులకు ప్రతి నెల రూ.15వేల పారితోషికం ఇవ్వాలని, సంగీత, నృత్యకళలలో ఉచితంగా శిక్షణ ఇప్పించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే కళాకారుల శోభాయాత్ర నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీర్మాణాలను అందించాలని నిర్ణయించింది. కార్యక్రమంలో బిల్డప్‌షాట్ సిఈఓ నవీన్ కృష్ణ గోసల, తెలుగువెలుగు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత శ్రీరామ్‌దత్తి తదితరులు పాల్గొన్నారు.

వినిపించే పాటకు కనిపించని మహా కవి గోపి : బుద్ధప్రసాద్

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త : వినిపించే పాటకు కనిపించని సినీసాహిత్య రంగంలో మహనీయ కవి మైలవరపు గోపి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాముడు పుట్టిన దేశం, రఘురాముడు ఏలిన రాజ్యం; ప్రజలకు శాంతి సౌఖ్యం కలిగించే దేశమేదేశం; బాసినభావం విడనాడి ఏజాతి నిలుచునే అది జాతి; ఇదిగో దేవుడు చేసిన బొమ్మ వంటి ఎన్నో పాటలతో గొప్పభావన వ్యక్తం చేశారని, సినీసాహిత్యానికి కావ్యగౌరవం కలిగించిన మహోన్నతవ్యక్తి అని కొనియాడారు. తెలుగు సినీగేయానికి జాతీయ అవార్డులతోనే ఆనంద పడుతున్న మనకు అంతర్జాతీయస్థాయిలో ఆస్కార్ అవార్డు రావడం భారతదేశ, తెలుగురాష్ట్రాలకే గర్వకారణమన్నారు. అలాంటి సినీగీత రచయితకు మనసా కవ్వించకే నన్నిలా.. శీర్షికన సంగీత విభావరితో స్వరనీరాజనం కావించి శారద ఆకునూరిని వివిధ సేవలను ఎంతగానో అభినందించారు. సత్కారాలే కాక సత్కార్యాలు నిర్వహించే వ్యక్తి వంశీరామరాజు అని ఆయన సేవలను కొనియాడారు. వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, శారద ఆకునూరి అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీగేయ రచయిత మైలవరపు గోపికి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మనసా కవ్వించకే నన్నిలా.... శీర్షికన సంగీత

గానకోకిల శారదను సత్కరిస్తున్న బుద్ధప్రసాద్, నరసింహారావు, సుచిత్ర, వంశీరామరాజు తదితర అతిథులు

విభావరితో ప్రముఖ గాయని ఆకునూరి శారద, బృందం సమర్పణలో ఆణిముత్యాల్లాంటి అలనాటి సినీగీతాలను వర్ధమాన గాయకులు సుమధురంగా ఆలపించి స్వరనీరాజనం కావించి సంగీతప్రియులకు వీనులవిందు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలి బుద్ధప్రసాద్, విశిష్ట అతిథులుగా రేలంగి నరసింహారావు, సుచిత్ర చంద్రబోస్, మైలవరపు వెంకన్న, వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి వంశీరామరాజు, అనంత్, శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించి గానకోకిల శారద ఆకునూరిని ఘనం గా సత్కరించి ఎంతగానో అభినందించారు. రామరాజు స్వాగతోపన్యాసంలో వంశీ సంస్థ ప్రస్థానాన్ని సవివరపరిచారు.

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లేటర్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఖాజా అహ్మదుద్దీన్ అహ్మద్ వైద్య చికిత్స కోసం లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఖరీదైన వైద్యం పొందేందుకు సిఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతుందన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులు సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరారు.

మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 25 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో శుక్రవారం హోలియా దాసరి సంఘం కమిటి ప్రతినిధులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు.కొత్త కమ్యూనిటీ హాల్ కోసం జిహెచ్ఎంసి అధికారులతో ఆయన చర్చించారు.కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,కిరణ్,దేవులపల్లి దాసు,తలారి చిన్న,శ్రీ కాంత్ రెడ్డి,దాసు,గణేష్ ముదిరాజ్, కిషన్,శంకర్,నిహాల్ యాదవ్,పాండు యాదవ్,అమర్, రమేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమానికి ప్రజలు సహకారాన్ని అందించాలి

- చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న

సమావేశంలో పాల్గొన్న చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న,డిఎంసిలు,అధికారులు

చార్మినార్,అక్టోబరు 25 ప్రభాతవార్త :

హైదరాబాద్ నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న కోరారు.పాతబస్తీ చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ 2024 కార్యక్రమంపై జోనల్ కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిహెచ్ఎంసి స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ యశస్విని సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రతీ రోజు పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలక్‌పేట్, సంతోష్‌నగర్, చార్మినార్,ఫలక్‌నుమా,రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు జయంత్,శైలజ,సురేందర్,సరిత,అరుణ కుమారి, రవి కుమార్,డిసి శంకర్ సింగ్,ఎఎంహెచ్‌వోలు,శానిటరీ సూపర్ వైజర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేతలు జనప్రియ, ఆర్మీ పబ్లిక్ స్కూల్

-ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:

ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 2024 ఎడిషన్‌లో 11వ రోజు ఉత్కంఠభరితంగా కొనసాగింది. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన బాలుర అండర్ 10 హ్యాండ్‌బాల్‌ఫైనల్‌లో విజ్ఞాన్‌ట్రీ స్కూల్‌పై విజయం సాధించి జనప్రియ స్కూల్ ట్రోఫీ కైవసం చేసకుంది. బొల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్ జట్టు బాలిక అండర్ 14 వాలీబాల్ ఫైనల్లో విజ్ఞాన్స్‌బోట్రీ స్కూల్‌ను ఓడించింది స్వర్ణం గెలిచింది. దిక్రిక్‌ప్లానెట్ స్కూల్ విద్యార్థులు స్విమ్మింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన చూపెట్టారు. హర్షిత వర్మ భూపతి రాజు, తేజరామ్ సామినేని వరుసగా అండర్ 16బాలికల, బాలుర 100మీటర్ల బటర్‌ఫ్లైస్టోక్‌లో విజేతలుగా నిలించారు. బాస్కెట్‌బాల్‌లో బాలికల అండర్ 14 ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్‌లో బాలుర అండర్ 16, అండర్ 18 సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగి తుదిదశకు చేరుకున్నాయి. కోట్లవిజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో అండర్ 17 బాలి కల కబడ్డీ పోటీలు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ప్రస్తుతం నిజాంపేట్‌కు చెందిన విజ్ఞాన్‌బోట్రీ స్కూల్ తమ పతక పరంపర కొనసాగిస్తూ అగ్రస్థానాన్ని నిలుపుకుంది. ఈఏడాది హైదరాబాద్ ఎడిషన్ ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లో 920 పాఠశాల నుంచి 23వేలమంది విద్యార్థులకు 22 క్రీడా విభాగాల్లో పోటీపడుతుండగా ఈనెల 28వరకు పోటీలు జరగనున్నాయి.

డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి అభినందనీయురాలు

-ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మిలను సత్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:

కవయిత్రిగా, రచయిత్రిగా ఇప్పటికీ సాహితీసేవ చేస్తున్న డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి అభినందనీయురాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సాహితీ జిగీష సాహితీ సాంస్కృతిక సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహితీ జిగీష వ్యవస్థాపకులు డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి సహస్రపూర్ణ చంద్ర దర్శనోత్సవం సభ శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కెవి.రమణాచారి డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, సాహితీ జిగీష వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ లలితవాణి, అధ్యక్ష,ఉపాధ్యక్షులు బండారుపల్లి రామచంద్రరావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ప్రహ్లాదచరిత్ర' అంశంపై 'సాహితీ ప్రభాస' ఎం.దత్తాత్రేయ శర్మ, శ్రీకృష్ణకుచేల అంశంపై ఆచార్య టి.పతంజలి, 'గజేంద్ర మోక్షం' అంశంపై ఆచార్య పివి.ఉమా శశి ప్రసంగించారు.

పోలీసునంటూ ఆటో డ్రైవర్ లూటీ

పోలీసులు అదుపులో స్యూడో పోలీసు

అల్వాల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: ఆటో డ్రైవర్‌ను సూడో పోలీసు లూటీ చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజులు క్రితం జరిగిన ఘటనలో నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రెండు రోజులు క్రితం అర్ధరాత్రి ఆటో డ్రైవర్ నవీన్ నాయక్ ఇంటికి వెళుతుండగా కానాజీగూడా వద్ద ఓ వ్యక్తి అటకాయించి ఆటోను ఆపాడు. పోలీసు అని పేర్కొన్న అతను ఆటో డాక్యుమెంట్స్ ఎక్కడ అని ప్రశ్నించడంతో పాటుగా డ్రస్ ఎందుకు వేసుకోలేదన్నాడు. బాధితుడు సమాధానం చెప్పేలోపు అతనిపై దాడి చేసి జేబులో ఉన్న 22వేలు నగదు దోచుకున్నాడు. ఆటో డ్రైవర్ అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరపగా వెంకటాపురంకు చెందిన నరేష్ సూత్రదారిగా గుర్తించారు. నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. రెండు వేలు నగదుతో పాటుగా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే

-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

-జిల్లా కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ

ముషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా స్పష్టం చేశారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్‌ను టీడీపీ నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ 1982లో ముషీరాబాద్‌లోని రామకృష్ణ స్టూడియోలో తెలుగుదేశం పార్టీ స్థాపన జరిగిందని, ఆనాటి నుండి పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేపట్టిన కార్యక్రమాల వల్లనే మూడు సార్లు క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌కు అవార్డులు అందాయని అన్నారు. నేడు హైదరాబాద్ 20 నుండి 30 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి పొందటానికి కారణం ఆనాడు చంద్రబాబు నాయుడు ముందుచూపుతో హైటెక్ సిటీని రూపొందించటమేనని తెలిపారు. తెలంగాణ సుభిక్షంగా ఉండటానికి కారణం చంద్రబాబు నాయుడేనని, టీడీపీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రజల్లోకి తీసుకువెళ్లి,

సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరతామని అన్నారు. తెలుగుదేశం పిలుస్తోంది రా, కదలిరా అనే నినాదంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, శ్రీపతి సతీష్, ఎం.కే.బోసు, ఎం.రాజు, గౌరీ శంకర్‌యాదవ్, కట్ట రాములు, భవాని శ్రీనివాస్, ఎ.బి.ఆర్.మోహన్, జాకబ్, బాల నర్సింలు, భానుప్రకాష్, కిరణ్, మేడిపల్లి శ్యాంసుందర్, పి.వారబాబు, విఠల్, బి.రాజు, మహిళా నాయకులు శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

పద్యనాటక కళాకారుల కృషే నాటకాలకు రాణింపు

-విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీశర్మ

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త :

ప్రతీఒక్క పద్యనాటక కళాకారుడి ఆయా పాత్రల్లో నటనా వైభవం, కృషే ఆ నాటకం రక్తికట్టి రాణించడానికి కారణమని విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీశర్మ అన్నారు. గ్రామీణ గ్రామికులకు, ప్రజలకు పౌరాణిక పద్యనాటకాలపట్ల మక్కువ ఎక్కువని, గొప్పగా ఆదరిస్తారని, వారికి చదువు రాకపోయినా వచ్చిన వారితో పద్యాలను కంఠస్థం చేసి నాటకప్రదర్శనలు ఉత్సాహంగా ప్రదర్శించేవారని జవహర్ బాలభవన్ పూర్వ డైరెక్టర్ రసమయి డా. ఎం.కె.రాము అధ్యక్షోపన్యాసంలో అన్నారు. సాంఘిక నాటకాలు వేయడం సులువు అభినయం వస్తేచాలని, కానీ పద్యనాటకాలు చాలా కష్టమని, ఆయా రాగాలు, వాటి వాడకం తెలియాలని చెప్పారు. పౌరాణిక పద్యనాటకాల్లో హార్మోనియం చాలా ముఖ్యమని అదిలేకపోతే రక్తికట్టదు రాణించదని, ప్రతీ సన్నివేశాన్ని కళ్లకుకట్టినట్లు చేయడం హార్మోనియం కళాకారుడితేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని డా. ఎం.కె.రాము సభాధ్యక్షతన గురుపంచక వందన పౌరాణిక పద్యనాటకోత్సవాన్ని పురస్కరించుకొని

శ్రీకృష్ణరాయబారం పౌరాణిక పద్యనాటకంలో ఒక దృశ్యం

జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగమారుతీశర్మ, విశిష్ట అతిథులుగా భార్గవశర్మ, నాగభూషణం, శ్రీనివాసరావు, డా. పులిగడ్డ హనుమంతరాయశర్మ, సంస్థ అధ్యక్షుడు దొంతి జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొని నేటి సాంస్కృతిక కార్యక్రమాల్లో జంగయ్యగౌడ్ నిర్వహణలో శ్రీకృష్ణరాయబారం (శయనదృశ్యం) పద్యనాటకం, హనుమంతరాయశర్మ హనుమంతుడి భక్తిగీతాలు, గడ్డంలాలయ్య ఆధ్వర్యంలో సినీసంగీత విభావరిలో పాల్గొన్న కళాకారులతోపాటు కళాకారులు ఎం.భాస్కర్‌రావు, బి.పరమేశ్వర్, ఎం.రమణాచారిలను ఘనంగా సత్కరించారు.

పూల వ్యాపారులకు ట్రాఫిక్‌పై అవగాహన

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ డి.ధనలక్ష్మి,

మెహిదీపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

దీపావళి పండుగను పురస్కరించుకొని గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లోని వ్యాపారులకు శుక్రవారం మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ డి.ధనలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ అంజయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై వ్యాపారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించడంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి.ధనలక్ష్మి మాట్లాడుతూ..గుడిమల్కాపూర్‌లో కూరగాయల, పూల మార్కెట్‌లు ఉండడంతో మార్కెట్ రహదారులన్ని రద్దీగా మారుతుండడంతో పాటు పండుగల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తెలుత్తుతున్నాయని, వాటిని ట్రాఫిక్ అధికారులు, రైతులు, వ్యాపారులు సమన్వయంతో పనిచేస్తేనే పరిష్కారం అవుతాయన్నారు. మార్కెట్‌లోకి ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలను తీసుకొని రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. దీపావళి పండుగ సమయంలో మూడు రోజుల పాటు ద్విచక్ర వాహనాలతో పాటు కార్లను మార్కెట్‌లోకి తీసుకురావద్దని వ్యాపారులకు సూచించారు. కేవలం రైతులు, కరీదుదారుల వాహనాలను మాత్రమే మార్కెట్‌లోకి అనుమతిస్తామన్నారు. మార్కెట్ బయట వాహనాలను పార్కింగ్ చేసి వస్తే మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తవన్నారు. పూలమార్కెట్ మొత్తంలో 200 వ్యాపాల సముదాయాలు, అందులో పనిచేసే వారితో కలిపితే మొత్తం 2వేలకు పైగా వాహనాలు అవుతున్నాయని వాటిని మార్కెట్‌లోకి త

కోయిల్‌భాయ్ తండాలో దేవత మూర్తుల ఆలయ నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న రమావత్ రాజు నాయక్ దంపతులు

సేవాలాల్ మార్గం ఆచరణీయం

ఆలయ నిర్మాణానికి రమావత్ రాజు నాయక్ రూ.5లక్షల విరాళం

నందిగామ, అక్టోబరు 25, ప్రభాతవార్త గిరిజనుల ఆరాధ్యదైవం సంసుశ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆచరణీయమని మేకగూడ మాజీ ఎంపిటిసి రమా వత్ రాజునాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం నందిగామ మండలం కోయిల్ భాయ్‌తండాలో సంతు శ్రీసేవాలాల్ మహారాజ్ మేరమయాడి హనుమాన్ దేవాలయాలకు భూమిపూజ చేశారు. ఈశుభ సందర్భంగా ఆయన ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.5లక్షలు విరాళంగా అందజేశారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అందులో భాగంగానే తాను ఉదుత భక్తిగా విరాళం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల బాలయ్య మృతి చెందిన విషయాన్ని మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పి టిసి ఉప్పల చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్‌ట్రస్టుద్వారా బాదిత కుటుంబానికి 3000 సహాయం అందజేశారు. మరియు తలకొండపల్లి మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ 2000 రూపాయలు ఆర్థిక సయాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్ మోహన్‌రెడ్డి తిరు పయ్య మీసాల మహేష్ నర్సింహ మీసాల మహేష్ లక్ష్మయ్య మైసయ్య పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

తలకొండపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన చింతకాయల నరసింహ అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ మాజీ మిసన్‌భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 3000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య మాజీ ఎంపిటిసి తనయుడు రామస్వామి మల్లయ్య స్వామి నరసింహ ఆంజనేయులు చంద్రయ్య జంగయ్య ఆంజనేయులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

తలకొండపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లి గ్రామంలో చింతకాయల నరసింహ అనారోగ్యంతో నిన్న మధ్యాహ్నం మృతి చెందారు. విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి ముత్తడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ దహన సంస్కారాలకోసం 3000లు ఆర్థిక సాయంగా స్థానిక నాయకులు ద్వారా అందించారు. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమిరెడ్డి భగవాన్‌రెడ్డి 2,500 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలెబాల మైసయ్య నాయకులు భాస్కర్‌రెడ్డి బాల్‌రెడ్డి చింతకాయల నరసింహ వడ్ల ఆచారి దుడ్డు శ్రీశైలం జాజాల నరేష్ జాజాల శేఖర్ కాలే మహేష్ పాల్గొన్నారు.

తొమ్మిది రేకులలో మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

కేశంపేట, అక్టోబరు 25, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన తప్పట జంగయ్య గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 25 కేజీల మంచి నూనె 4000 రూపాలయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి సుభాన్‌రెడ్డి గుత్తి శేఖర్ గుత్తి చంద్రయ్య రవినాయక్ హంజ నాయక్ కుమ్మరి శ్రీను అంతారం ఆంజనేయులు కందన శివయ్య ఆల్వాల కృష్ణయ్య రాములు బెల్లం ఉదయ్ కుమార్ తప్పెట రాములుబాలస్వామి పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 25, ప్రభాతవార్త: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరా లను అదుపు చేయవచ్చని మెదక్‌జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో నర్సా పూర్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన నేర రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. రివ్యూ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకొని వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అదేవిదంగా రద్దీ ప్రాంతాల్లో సంస్థలల్లో, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ఏర్పాటు చేసెవిదంగా చేయాలని ఆయన ఆదేశించారు. అంతేగాక 100 కాల్స్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని 100 కాల్ వచ్చిన వెంటనే ఇన్‌టైంలో అక్కడికి చేరుకోవాలని సూచించారు. ప్రజల్లో సైబర్ నేరా లను అదుపు చేయడానికి గాను అవేర్‌నెస్ కార్యక్రామలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్‌రెడ్డి, నర్సాపూర్ ఎస్ఐ లింగంతో పాటు కౌడిపల్లి, శివ్వంపేట, చిలిపిచెడ్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐ లు పాల్గొన్నారు.

గణితశాస్త్ర మేధావికి ఆరుదైన గౌరవం

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా వీర్లపల్లి శంకర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం సరైందే

పనుల్లో పట్టు వీడని విక్రమార్కుడు

విద్యావేత్త హయాంలో ఆ సంస్థలకు మరింత పురోగతి

కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే శంకర్

నందిగామ, అక్టోబరు 25, ప్రభాతవార్త జనహితం ఆయన అభిమతం కృషి పట్టుదల తెగింపు తెగువ అంచలమైన ఆత్మవిశ్వాసం అంతుకు మించి ధైర్యం సహాయం చేసే గుణం ఆయనకే సొంతం. అసాధ్యాని సుసాధ్యం చేయ డం ఆయన నైజం. సాధించాలనే తపనతో ఎంతటి కష్టసాధ్యమైన పనిని అప్పగించిన పట్టువీడని విక్రమార్కుడిలా పనిచేసే తత్వం. కష్టమైన నష్ట మైన ఎంత ఖర్చైనా తానే భరిస్తూ జనం కోసం పరితపిస్తూ తనను నమ్మిన జనం కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడరు. అందుకే జనం మెచ్చిన నచ్చిననేతగా ఎదిగారు.

గణిత శాస్త్రంలో మేటి ..

విద్యార్థి దశలో స్కూల్ ఫస్ట్ గణిత శాస్త్రంలో మేటి ఎంతటి కష్టమైన లెక్క అయినా చేసేవారు. పొరపాటున లెక్కల మాస్టారు బోర్డుపై తప్పిదం చేసిన మాస్టారు బోర్డుపై తప్పిదం చేసిన గందరగోళమే. లెక్కల్లో ఆయనకు ఆయనే సాటి. యుక్త వయసులోకష్టాల కడలిలో ఈదుతూ తన రాజకీయ గురువు రాందేవ్‌రెడ్డి ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. పువ్వుపుట్టగానే పరిమళించిందన్న మాదిగిగా.. ఇంతింతై వటుడింతై అన్న చందనంగా డిగ్రీ పూర్తి చేసిన ఆయన రాజకీయాల్లో చురుకైనా కార్యకర్తగా ఎదిగి సర్పంచ్‌గా మూడు పర్యాయాలు ఉమ్మడి మండలాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన లీడర్‌గా రికార్డు సృష్టించారు.

నిరుపేదలకు ఇండ్లు

తానుసర్పంచ్‌గా ఉన్న రోజుల్లో తన రాజకీయ గురువు ఎమ్మెల్సీ కీ.శే రాందేవ్ రెడ్డిని ఒప్పించి మెప్పించి నిలువ నీడలేని నిరుపేదలకు భూములు ఇప్పించి గూడు నిర్మించి ఇచ్చిన ఘనత శంకర్‌దేనని ఈ ప్రాంత ప్రజలు బాహాటంగా చెబుతారు. అన్నా అంటే నేనున్నాననే భరోసా. కష్టాల్లో నష్టాలో ఆపదలో సాపదలోతన తలుపు తట్టిన వారికి నేనున్నా అంటూ కొండంత ధైర్యం ఇచ్చిన శంకర్ జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆకలితో వచ్చే వారికి అన్నపానీయాలు అందించిన దయామయుడుగా పేరుందారు.

అభివృద్ధిసంక్షేమం రెండు కళ్లు..

తనకు అప్పగించినపనిని సునాయాసంగా నెరవేచేర్చే కార్యసాధకుడిగా జనంలో గుర్తింపు పొందారు. ఆ జనమే ఆయనను కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిపించింది. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించిన ఆయన ఎల్లవేళలా షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం మొదలుపెట్టారు. షాద్‌నగర్‌లో తాను చదువుకున్న ఇంటర్ మీడియట్ కళాశాల శిథిలావస్థలో ఉన్న ఆ కళాశాలను అన్ని హంగులతో పున నిర్మించడానికి పట్టుదలతో ముందుకొచ్చారు. తెలంగాణ ఉద్యమనేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాజీ ఎమ్మెల్యేలు భీష్మ కిష్టయ్య బక్కని నర్సింలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి లతో పాటు బిజెపి బిఆర్ఎస్ బిఎస్పీ పార్టీల నేతలు స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాల సమక్షంలో శంకుస్థాపన చేయడంలో చరిత్రలో సువర్ణ అధ్యాయంగా మిగిలింది.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన

కొందుర్గు మండలంలో హైటెక్ అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు సిఎం రేవంత్‌రెడ్డి చేత శంకుస్థాపన చేయించడం ఆయన పని తననానికి నిలువెత్తు నిదర్శనం. గ్రామీణ విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు వారిని ప్రోత్సహిస్తూ అన్నిమౌలిక వసతులను కల్పించిన ఘనత ఆయనదే. పార్టీలకతీతంగా అందరిని కలుపుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఈ మేటి లీడర్‌కే చెల్లింది.

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా..

తెలంగాణ సర్కార్లో అత్యంత ప్రాధాన్యతను సతరించుకున్న కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్‌గా విద్యావంతుడైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి నియమించడం షాద్‌నగర్‌కు గర్వకారణం తెలంగాణ రాష్ట్రానికి శుభసూచకం. ఆయనకు అప్పగించిన పదవికి వన్నె తెస్తారని ఆశిద్దాం.

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

శామీర్‌పేట, అక్టోబరు 25, ప్రభాతవార్త

శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి సందర్శించి తనిఖీలు చేశారు. శుక్రవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను డిసిపి ఎన్.కోటిరెడ్డి సందర్శించి పోలీసులు నిర్వహించిన పెరెడ్ ద్వారా ఆయన గౌరవవందనాన్ని స్వీకరించారు. ఆ తరువాత పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల పెరడ్ నిర్వాహణను, పిఎస్ భవనాన్ని, పోలీసు వాహనాలను, రికార్డ్సును, రోజు వారీ, జనరల్ రికార్డ్సును డిసిపి తనిఖీ చేశారు. భూకబ్జాల కేసులు, పలు కేసుల గురించి ఆరా తీసి పోలీసులకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ మధ్యన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రాబరీ, డెకాయిట్స్, దొంగతనాల కేసులలో పోలీసులు చేసిన దర్యాప్తులను, ఇన్విస్టిగేషన్ తీరును, వారిని తొందరగా పట్టుకున్న విధానంను, బాధితులకు త్వరగా న్యాయం చేసిన విధానాలను డిసిసి కోటిరెడ్డి ఎస్‌హెచ్‌ఓ సిఐ శ్రీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పలు కేసుల్లో సాధించిన ప్రగతిని రికవరీలను చూసి సిఐని, సిబ్బందిని పోలీసులను డిసిపి అభినందించారు. మంచి పనిచేసిన సిబ్బందికి రివార్డు ఇవ్వటం జరిగింది. ఈ తనిఖీలో పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శామీర్‌పేట, అక్టోబరు 25, ప్రభాతవార్త

శామీర్‌పేట రాజీవ్‌రహదారిన ఔటర్ రింగురోడ్డు సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందినట్లు, మరొకరికి గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కరీంనగర్ కార్ఖానగడ్డ నుంచి నగరంలోని మెహదీపట్నంకు యాక్టీవా బైక్‌పై షేక్ సక్లీన్, ఆయన స్నేహితుడు ఎండి పర్హాన్ లు కలిసి బయలు దేరారు. శామీర్‌పేట రాజీవ్‌రహదారి ఔటర్ రింగు రోడ్డు సర్కిల్ వద్దకు చేరుకోగానే యాక్టీవా వాహనం అతివేగంగ నడుపుతూ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని ఆర్టీసి బస్సు వెనక టైర్ కింద బండి నడుపుతున్న షేక్ సక్లీన్ పడి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. బైక్ వెనక కూర్చున్న ఎంపి పర్హాన్‌కు గాయాలు అయినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబంలో చిచ్చు పెట్టిన వీడియో కాల్

వివాహిత ఆత్మహత్య

అమీన్‌పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త: కుటుంబంలో వీడియో కాల్ చిచ్చు పెట్టింది. సాయిచరణ్ అనే వ్యక్తికి వివాహిత వీడియో కాల్ చేసి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తరచూ వీడియో కాల్ చేస్తూ వేధింపులకు గురిచేసినందుకు కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని తల్లి రాజేశ్వరి అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం... మహబూబ్‌నగర్‌కు చెందిన సమిత, అశోక్ వివాహం జరిగింది. వీరికి రెండు సంవత్సరాల కుమారుడు. నాలుగు సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో నివాసం ఉంటున్నారు. సమిత తరచూ వీడియో కాల్ మాట్లాతుండగా భర్త సమిత తల్లిదండ్రులకు తెలిపాడు. ఈ విషయంపై తల్లిదండ్రులు కూతురిని ప్రశ్నించగా బహబూబ్ నగర్‌కు చెందిన సాయిచరణ్‌తో వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు సమిత తెలిపింది. బుధవారం సాయంత్రం సమిత సాయిచరణ్‌తో వీడియో మాట్లాడుతూ చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని కూతురుకు తరచూ వీడియో కాల్ చేస్తూ వేధిస్తున్నాడని, కూతురు కాపురం పాడుచేయొద్దని వేడుకోవడం జరిగింది. వీడియో కాల్స్ చేస్తూ వేధిస్తున్నందుకు తన కూతురు జీవితంపై విరక్తి చెంది వీడియో కాల్ ఆన్ చేసి ఉరేసుకొని చనిపోయిందని, తన కూతురు మృతికి కారణమైన సాయిచరణ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అమీన్‌పూర్ సిఐ సదా నాగరాజు తెలిపారు.

రైతు పక్షపాతి సిఎం రేవంత్‌రెడ్డి : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, అక్టోబరు 25,ప్రభాతవార్త: రైతు సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్న వడ్లకు మద్దతు ధరక అదనంగా 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఏ వన్ గ్రేడ్ క్వింటాల్‌కు 2320, సన్న వడ్లకు క్వింటాల్‌కు 2820 రుపాయల మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోను విక్రయించాలని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్లు రాఘవేంద్ర రెడ్డి, బిక్షపతి పాల్గొన్నారు.

తపస్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మాధవి

చిన్నశంకరంపేట, అక్టోబరు 25,ప్రభాతవార్త: తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలిగా మాధవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ ఉపాధ్యాయ సంఘం మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శి సుజాతలు శుక్రవారం తెలిపారు. జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన మాధవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని మాధవి తెలిపారు.

పశు వైద్యాధికారులు సమయ పాలన పాటించాలి

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: పశు వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మెదక్ మండలం మాచవరం గ్రామంలో ఉన్న పశు వైద్యశా లను, మెదక్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ గదిని, పశు వైద్యశాల పరిసరాలను పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు సమయ పాలన పాటించాలని, పశువులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని, ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథాల యాన్ని పరిశీలించారు. గ్రంథాలయంలోని పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. గ్రంథాలయంలో ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలన్నారు. నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాన్ని ఉప యోగించుకొని విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి ఉపయోగపడే పనులు గుర్తించాలి

అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

జోగిపేట, అక్టోబరు 25, ప్రభాతవార్త: రాబోయే సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు గ్రామానికి ఉపయోగపడే పనులు గుర్తించాలని అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మండల పరిధిలోని పోతిరెడిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే పనులను గుర్తించేందుకు గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గ్రామానికి. రైతాంగానికి ఉపయోగపడే విధం గా పనులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ పథకం కింద పండ్ల తోటల పెంపకం, చిన్నపాటి నీటివనరుల నిల్వ చేసుకునే అవకాశం ఉం దని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో ఎంపివో అశోక్, ఏపివో అర్చన, ఇసి ఉదయ్, టిఏ మొగులయ్య, పంచాయితీ కార్యదర్శి సురేఖ, మాజీ సర్పంచు వర్కల అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్‌కు మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ వర్కల అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అసిస్టెంట్ కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. మొత్తం 19 పనులకు నిధులు కేటాయించాలని వారు కోరారు. ఇందులో గ్రామానికి చెందిన యువకులు, నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేటను సందర్శించిన మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ మేయర్లు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశానికి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట మున్సిపాలిటీని ఇతర జిల్లాలకు చెందిన 12 మున్సిపాలిటీల కమిషనర్లు శుక్రవారం సందర్శించారు. సిద్దిపేట మున్సిపాలిటీ సందర్శనలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్‌లోని రిసోర్స్ పార్క్‌లోని బయోగ్యాస్ బయోమైనింగ్, ఇన్సినరెటర్ నిర్వహిహనను పరిశీలించారు. అలాగే మేకలు, గొర్రెలను వదించే స్లాటర్ హౌజ్ నిర్వహణ తీరును పరిశీలిం చారు. హౌసింగ్‌బోర్డులోని పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని(డిఆర్‌సిసి) సందర్శించారు. కమర్షియల్ వేస్ట్ సేకరించి బాసిల్ ఫౌండేషన్ కేంద్రాన్ని సందర్శించారు. సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీని ఆదర్శంగా తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రేత్‌కుమార్, ఆయా మున్సిపల్ కమిషనర్లు ఖానాపూర్ మనోహర్, బైంసా రాజేష్ కుమార్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ సువర్త, ఆదిలాబాద్ క్యూమర్ అహ్మద్, ఉన్నారు.

కుకునూరుపల్లి ఐటిఐని సందర్శించిన కలెక్టర్

కొండపాక. అక్టోబరు 25, ప్రభాతవార్త :

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలను జిల్లా కలెక్టర్ మను చౌధరి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎటిసిని పరిశీలిం చారు. అనంతరం పిఎం విశ్వకర్మ పథకం కింద శిక్షణ తీసుకుంటున్న వారు తయారు చేసిన మినియెచ్చర్‌ను పరిశీలించి, నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అడ్మిషన్ స్లిప్‌లను అందించారు. కళాశాల అవరణను పరిశీలించారు.

వ్యాపారస్తులకు ఇబ్బందుల్లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం

పటాన్‌చెరు, అక్టోబరు 25,ప్రభాతవార్త: వ్యాపారస్తులకు, వ్యాపార సముదాయాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ నుండి పాత మార్కెట్ మీదుగా గౌతమ్ నగర్ శాంతినికేతన్ పాఠశాల వరకు రెండు కోట్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన రోడ్డు నిర్మాణం మూలంగా తమ వ్యాపారాలకు ఇబ్బంది కలుగడంతో పాటు పలు దుకాణాల్లోకి వర్షపు నీరు వస్తుందని వ్యాపరస్తులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తిసుకెళ్లగా ఇందుకు సానూకులంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ శుక్రవారం ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యాపారస్తులు, జిహెచ్ఎంసి అధికారులతోకలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోడ్డును కొద్ది మెర తొలగించడంతో రోడ్డు వేయాలని, రెండు వైపులా డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించినప్పుడే పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు.

ప్రైవేట్ భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటు దుష్ప్రచారం చేయడం తగదు : వలియోద్దీన్ ఖాన్

శంషాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త శంషాబాద్ రెవెన్యూ పరిధిలోని ప్రైవేట్ భూమిని ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేయడం సరికాదని ఎన్ ఎం వలియోద్దీన్ ఖాన్ అతని న్యాయవాది మీర్ అహ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. శంషాబాద్ పట్టణంలోని సర్వే నెంబర్ 626/1లో తమకు 12 ఎక రాల నాలుగు గుంటల భూమి ఉన్నదని వలియోద్దీన్ స్పష్టం చేశారు. ఈ భూమి తాత ముత్తాతల నుంచి తమకు వారసత్వంగా వస్తున్నదని ఆయన తెలిపారు. సర్వే నెంబర్ 626/1లో ఉన్న దాదాపు 340 ఎకరాల భూమిని గతంలో కూడా స్వాధీనం చేసుకున్నదని తెలిపారు. కాగా తమకు చెందిన 12 ఎకరాల నాలుగు గుంటల భూమిని మాత్రం హుడా అధికారులు స్వాధీనం చేసుకోలేదని అధికారులు జారీ చేసిన పంచనామా పత్రాలను చూపించారు. కా గా స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు తమ భూమిలో నుంచి 3000 చదరపు గజాల భూమి ఇవ్వాలని చెదిరిస్తున్నారని వారు ఆరో పించారు. అందుకు తాము అంగీకరించపోవడంతో ఈ స్థలం ప్రభుత్వా నిదని దుష్ప్రచారం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమను బెదిరిస్తూ ఇది ప్రభుత్వ భూమి అని దుష్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 25, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ ప్రతాప సింగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతాంగానికి సకాలంలో కొనుగోలు డబ్బులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ సుగుణబాయి, వ్యవసాయ విస్తరణాధికారి మంజుల, నాయకులు బొక్కా ప్రభాకర్ రెడ్డి, ఎ. బాల్‌రెడ్డి, మహేపాల్ రెడ్డి, రైతులు సుబాశ్, అంజయ్య, బాల పెంటయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గ్రామాలోని పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

దోమ,అక్టోబరు 25 ప్రభాతవార్త : గ్రామాలలోని వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లాయువజన అధికారి ఐజయ్య అన్నారు. దోమ మండలంలోని మోత్కూర్, దిర్సంపల్లి, దోమ గ్రామపంచాయతీ పరిధిలోని నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ పై అవగాహన సదస్సు యువతీయువకులకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఐజయ్య మాట్లాడుతూ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదించాలని ప్రతి ఆదివారము యువత స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మీ గ్రామాలను శుభ్రపరచడం కోసం ముందుకు రావాలనిసోషల్ సర్వీస్‌లో పాల్గొనాలని సూచించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ప్లాస్టిక్ సేకరణ చేయడం కార్యక్రమాన్ని నిర్వహించారుయువతీ యువకులకు మై భారత్ ఈవెంట్ డైరీ, టోపీ, పెన్నులుఅందిచారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో హెచ్ మహేష్ బాబు, ఎంపీఓ సోమలింగం, నెహ్రూ యువకేంద్రం అకౌంటెంట్ సాయిక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు రిటైర్డ్ ఆర్మీ జవాన్ల నివాళులు

అమరవీరుల సంస్మరణలో పాల్గొన్న జవాన్లు,పోలీసులు

దోమ,అక్టోబరు 25 ప్రభాతవార్త : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా వికారాబాద్‌జిల్లా కేంద్రములో శుక్రవారం నాడు జిల్లాఎస్‌పి నారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఫన్‌ర్యాలీ,3కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్‌జిల్లా ఆర్మీ జవాన్ల సంఘం జవాన్లుసంస్మరణ కార్యక్రమానికి మద్దతు తెలిపి పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన డిఎస్‌పిలు, ఎస్‌ఐలుకానిస్టేబుల్‌లు ట్రైనింగ్‌లో ఉన్నవారితో, ప్రజల సహకారంతో మూడు కిలో మిటర్ల రన్నింగ్, సైకిల్ రన్, 3కే రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్‌జిల్లా ఆర్మీ అసోసియెషన్ అధ్యక్షులు లింగమయ్య, ఉపాధ్యక్షులు గురునాథ్‌రెడ్డి, మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా యువతీ యువకులకు దేశభక్తి, ఆరోగ్యరక్షణ పెంపొందుతుందని అన్నారు. పోలీస్, ఆర్మీ జవాన్ల అమరవీరుల స్మారకకార్యక్రమాలు చేపట్టేందకు అన్ని మండలాల్లో నిర్వహించేందుకు జిల్లా ఎస్‌పి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కార్యక్రమానికి వికారాబాద్‌జిల్లా ఆర్మీఅసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మారక కార్యక్రమానికి ఆర్మీ, రిటైర్డ్ జవాన్లకు ఆహ్వానం పంపిన జిల్లా పోలీసులకు కృత జ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ జవాన్లునర్సిములు, మహేందర్, పోలీసులు పాల్గొన్నారు.

మోత్కుపల్లి గ్రామంలో బోరు మోటర్‌కు మరమ్మతులు

బోరు మోటర్‌కు మరమ్మతులు చేయించి బిగిస్తున్న దృశ్యం

కోట్‌పల్లి,అక్టోబరు 25,ప్రభాతవార్త; కోట్‌పల్లిమండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గతవారం రోజుల కిందట బోరు మోటర్ పని చేయకపోవడంతో మంచినీటికి ఇబ్బందులుపడ్డమని గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం నాడు కారబార్ అశోక్ చోరవ చూపి గ్రామంలో ఉన్న బోరుమోటర్‌కు మరమ్మతులు చేయించి వెంటనే బోరు మోటర్ బిగించి మంచినీరు సరఫరా చేయించారు. అదే విధంగా గ్రామంలో గత వారం రోజుల కిందట ఏడతేరపి లేకుండా వర్షం కురవడంతో విష జ్వరాలు రాకుండా గ్రామంలో ఉన్న చెదుడు బావులల్లో బ్లీచింగ్ పౌడర్ వెయించారు కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచు సురేష్, గ్రామస్థులు ఉన్నారు.

కొనసాగుతున్న శ్రీ తిరుమలనాథ స్వామివారి ఉత్సవాలు

పూడూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త ; పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమలనాథస్వామి ఉత్సవ (జాతర) కార్యక్రమాల్లో భాగంగా నాల్గవరోజు శుక్రవారం శ్రీ స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు శ్రీధర్‌గుప్తా, విజయనిర్మల గోవార్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, గోవార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలనాథస్వామి దేవాలయంలో వికారాబాద్ సద్గురు సత్సంగ మండలీ, జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి తదితర జిల్లానుండి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంఅంతా తిరుమలనాథ స్వామివారి నామస్మరణతో మార్మోగింది.

పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ డిమాండ్

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

మేడ్చల్, అక్టోబరు 25, ప్రభాతవార్త : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ డిమాండ్ చేశాడు. పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం డిటి సునీల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండిం గ్‌లో ఉన్నరూ. 8,300 కోట్లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నాడు. ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ కోసం ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యా ర్థుల వద్ద డబ్బులు తీసుకుని వాటిని ఇస్తున్నారని ఆరోపించాడు. దీంతో ఎం తో మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక, పై చదువులకు వెళ్లలేక సతమతమవుతున్నారని తెలిపాడు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశాడు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, నాయకులు ప్రసాద్, రవికుమార్, శ్రీకాంత్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్..

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న దాత, ఎంఈవో

షాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన యువకుడు సందీప్‌గౌడ్ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిల్స్, లైబ్రరీ సామాగ్రి, సౌండ్‌బాక్స్, గ్రీన్‌బోర్డు తదితర వస్తువులను అందజేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలలను పరిక్షించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీ చదివిన వారే పాఠాలు బోదిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో అయితే బీఈడీ చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రాజునాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉన్నారు.

పూడూర్ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మేడ్చల్, అక్టోబరు 25, ప్రభాతవార్త : రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనె విక్రహించాలని జిల్లా కో ఆపరేటీవ్ అధికారి వెంకట్‌రెడ్డి, సివిల్ సప్లై అధికారి సుగుణా బాయి అన్నారు. మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలోని ఆదర్శ రైతు సేవా సహకార సంఘంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన వరిపంటను దళారులకు అమ్మి రైతులు పోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనె విక్రహించాలని తెలిపారు.

ఏ గ్రేడు వరి ధాన్యానికి మద్దతు ధర రూ.2320లు ప్రభుత్వం ఇస్తుందని, అదే విదంగా సన్న రకానికి 2300 లతో పాటు అదనంగా రూ 500లు బోనస్‌ను అందిస్తుందని పేర్కొన్నారు.

ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. పూడూర్ సహకార సంఘం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అర్చన, ఏఈవో తేజశ్వని, సంఘం వైస్ చైర్మన్ శ్యాంలాల్, డైరెక్టర్లు స్వరూప, రవి, విఠల్‌రెడ్డి, నరేందర్ గౌడ్, చిన్న మల్లేష్, శ్రీశైలం, విజయ్‌కుమార్, అర్జున్, శ్రీనివాస్ గౌడ్, సత్తమ్మ, సత్య నారాయణరెడ్డి, రైతులు జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగయ్య, నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

పూడూర్‌లో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ

పూడూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త ; ఈనెల 27వతేది ఆదివారం రోజున పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని మండల పరిషత్తు మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్, వీరబద్రయూత్ అధ్యక్షులు రఘుపంతులు, సంతోష్‌కుమార్‌లుశుక్రవారంఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న హాజరవుతారని వివరించారు. వీరబద్ర యూత్ అధ్వర్యంలో నిర్వహించే విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన యువజన సంఘాలు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

నవాబుపేట అక్టోబరు 24, ప్రభాతవార్త: ఉపాధి హామి సామాజిక తనిఖీ 2023, 2024 సంవత్సరం సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని శనివారం మండల కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనురాధ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రజావేదిక సామాజిక తనిఖీ నివేదిక కార్యక్రమం ప్రారంభం కానున్నదని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మేల్యే కాలె యాదయ్యకు, ఉన్నత, మండల స్థాయి అధికారులకు తగిన ఆహ్వానం అంధించామని ఆమె తెలిపారు. వారు కూడా హాజరైయ్యే అవకాశం ఉందని ఆమె అన్నారు.

విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట అక్టోబరు 25, ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళిని, విద్యాశాఖ మెంబరు జోష్నసివారెడ్డి లను శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు మేడిపల్లి వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, పామ సంజీవారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుశారు. ఈ పందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలు విషయాలపై చర్చించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత

ఎంపిడివో కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

కేశంపేట, అక్టోబరు 25, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్రం ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు అందేలా చూడాలని డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపిడివోకార్యాలయం ఆవరణలో 1-4-2023 నుంచి 31-4-2024 జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను ప్రభుత్వనిబంధనల మేరకు చేపట్టాలని ప్రభుత్వం అందించే పథకాలు పక్కదారి పట్టనట్లయితే వారిపూ డబ్బులను తిరిగి రికవరీచేస్తామని ఆమె అన్నారు. జిల్లా అధికారులు భాను శంకర్ సునీత కొండలయ్య సుమిత్ర గౌతమ్ రఘుబాబు ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీచైర్మన్‌గా పరశురాం రెడ్డి

పరిగి అక్టోబరు25,ప్రభాతవార్త : పరిగివ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన్న గారి పరుశురాం రెడ్డిని ఏకగ్రీవంగా నియమించారు. పరిగిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఏఎంసి చైర్మన్‌గా పరశురామ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు మండల నాయకులు, కాంగ్రెస్‌పార్టీ, కార్యకర్తలు, పరశురాం రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

షాబాద్, అక్టోబరు25, ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని నేడు మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని షాబాద్‌లోని ఎంఎస్ గార్డెన్‌లో ఉదయం 9గంటల నుండి మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, ఆరోగ్యవంతంగా ఉన్నవారు రక్తదానం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు నవీన్‌రెడ్డి, సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఘనస్వాగతం



ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

షాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త: విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్, చేవెళ్ల మండలాల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు సుభాష్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, మహేందర్, రవీందర్‌నాయక్, కిషోర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేంద్, అమ్మద్‌జానీ, సత్యం, వరప్రసాద్, ప్రశాంత్, జలీల్, రాములు, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్‌శాలువాలు కప్పి పూల బోకెలు అందజేసి ఘనస్వాగతం పలికారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ

పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఏసిపి రంగస్వామి

కడ్తాల్,అక్టోబరు 25 ప్రభాతవార్త : కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి శుక్రవారం సందర్శించారు. అనంతరం ఏసీపీ పోలలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీచేసి పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోలీస్ సిబ్బందిది అంకితభావంతో పని చేస్తూ ప్రజల సమస్యలను తొందరగా పరిష్కరించి న్యాయం చేయాలని వారు అన్నారు. సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మెనూప్రకారం మధ్యాహ్నభోజనం అందించాలి - మండల విద్యాధికారి హరిలాల్

పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ హరిలాల్

బొంరాస్‌పేట్,అక్టోబరు25,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల విద్యాధికారి హరిలాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సూర్యనాయక్‌తాండ పాఠశాలలోవిద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనంను పరిశీలించారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం అమ్మఆదర్శపాఠశాలపనులనుపెండింగ్ లేకుండా పూర్తిచేయాలని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం వారంకు విద్యార్థులకు 3సార్లు గుడ్లు అందించాలి. ప్రతిరోజు, ఎఫ్ఆర్ఎస్, ఎండిఎం, ఎస్ఎంఎస్‌లను సమయానికి అన్లైన్ చేయాలని ఉపాధాయులు ప్రతిరోజు సమయపాలన పాటించాలని అన్నారు. ప్రతినెల 3వ శనివారం తల్లిదండ్రుల సమావేశంను ఏర్పాటుచేసి తల్లిదండ్రులు హాజరుకావాలన్నారు. పాఠశాలఉపాధ్యాయులు, సిఆర్‌పిసోమ్లనాయక్ పాల్గొన్నారు.

కొడంగల్ నుండి వికారాబాద్ జిల్లా కు నూతన బస్సు

నూతన బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట్,అక్టోబరు25,ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గ కేంద్రం నుండి వికారాబాద్ జిల్లా కేంద్రంకు నూతన బస్సు సర్వీస్‌ను శుక్రవారం ప్రారంభించడం జరిగిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, బొంరాస్‌పేట్ పిఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్, బొంరాస్‌పేట్ మండల కేంద్రాల నుండి వికారాబాద్ జిల్లా కేంద్రం నేరుగా నూతన బస్సు సర్వీస్‌నుప్రారంభించడం జరిగిందని మండల ప్రజలు ఈ సౌకర్యంను ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ బస్సు సర్వీస్ వికారాబాద్ జిల్లాకలెక్టర్ కార్యాలయం, గొట్టిముక్కుల, మోమిన్‌కలాన్, మోమిన్‌కుర్దు, నాగారం, మదన్‌పల్లి, మదన్‌పల్లి తాండ, బురాన్‌పూర్, బొంరాస్‌పేట్, తుంకిమెట్ల గ్రామాలమీదుగా ఉదయం 8గంటలకు, మధ్యాహ్నం 4గంటలకు కొడంగల్ మండల కేంద్రంకు, అక్కడి నుండి వికారాబాద్‌కు రెండుట్రిప్‌లు నడుపబడుతుందని అయన తెలిపారు. కావున సమీపగ్రామాల విద్యార్థులు, ప్రజలుఈ సౌకర్యంను ఉపయోగించ ఉకోవాలని వారు కోరారు. పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరేక్టర్ మల్లేషం, రాంరెడ్డి, కిష్టప్ప, వీరేశలింగం, నర్సింహా నాయుడు ,రవిగౌడ్, ఎస్సిసెల్ మండలఅధ్యక్షులు రాములు, భీమయ్యగౌడ్, నర్సిములు, పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించిన ఎంపిడిఓ

గ్రామంలో పింఛను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 25,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని పెద్దఎల్కిచర్ల, గాలిగూడ, వనంపల్లి గ్రామాలను ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామాల్లో చేపట్టిన పారిశుద్య పనులు, వీధి దీపాల ఏర్పాటు, పింఛను పంపిణీతీరును ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయితీలలో గల రికార్డుల నిర్వహోన సరిగ్గా ఉండాలని ఆయన సంబధిత అధికారులకు సూచించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాండురంగంగౌడ్, శ్రావణ్‌కుమార్, ఉన్నారు.

ఉపాధిహామీలో ఉచితంగా పనులు

గ్రామసభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 25,(ప్రభాతవార్త): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉచితంగ భూ అభివృద్ధి పనులు చేసుకోవచ్చని టెక్నికల్ అసిస్టెంట్‌లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాగ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తించారు. గ్రామంలోని చిన్న సన్నకూరు రైతులు తమ వివరాలు తెలియజేసి భూ అభివృద్ధి పనులు చేసుకోవాలని అన్నారురవికుమార్, నర్సింహులు, రమేష్ పాల్గొన్నారు.

గౌసేపాక్ గ్యాల్మి షరీఫ్ గోడపత్రిక విడుదల

మక్కా మజీద్‌లో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

కొడంగల్,అక్టోబరు 25,ప్రభాతవార్త : కొడంగల్ పట్టణ కేంద్రంలోని మక్కా మాజీద్‌లో మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్ అధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్‌బంగా ఎస్ఎం గౌసన్ మాట్లాడుతూ గౌసేపాక్‌గ్యార్మి పండుగ ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్దలతో చేసుకునే పండుగ ప్రతిసంవత్సరంలాగా ఈ సంవత్సరం కూడా వచ్చేశుక్రవారం నమాజ్ అనంతరం జమే మజీద్ నుండి మహబూబ్ సుభానిదర్గా వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేకప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం దర్గాలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆఫీస్ కరీం, అష్రఫీ, మొహమ్మద్ సర్తజ్ హుసేన్, మిర్జా నీసారా ఉల్లా బేక్, అబిద్, అమీర్ హుసేన్, ఇసాక్ పాషా, ఖాయిరాత్ అలీ, జబ్బార్, చిస్తీ, హైమత్‌ఖాన్, షబ్బీర్ అలీ, ఖాదర్, వాహేద్ రజా పాల్గొన్నారు.